

# మన దునియా

Our News Our World

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం




సంపుటి: 04 | సంచిక: 28 | శనివారం అక్టోబర్ 03, 2026 | పేజీలు: 08 | వెల: రూ.4.00

# స్వార్తి నవోదయపై ఎందుకంత ప్రేమ?



హనుమకొండ ఆరేపల్లిలో

నిబంధనలకు నీళ్లా?

అనుమతులు ఉన్నాయా.. భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా?

అధికారుల తనిఖీలు ఎక్కడ?

చర్యలు ఎందుకు లేవు?

ఆమ్యామ్యాల ఆరోపణల్లో వాస్తవమెంత?






**మన దునియా,హనుమకొండ జిల్లా:అక్టోబర్ 02**

హనుమకొండ జిల్లా ఆరేపల్లిలోని స్వార్తి నవోదయ కోచింగ్ సెంటర్ నిర్వహణపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. విద్యార్థులకు కోచింగ్ అందిస్తున్న ఈ కేంద్రానికి అవసరమైన అనుమతులు ఉన్నాయా? భవన సౌకర్యాలు, ఫైర్ సేఫ్టీ, అత్యవసర మార్గాలు, విద్యార్థుల భద్రతకు సంబంధించిన నిబంధనలు పాటిస్తున్నారా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

**అనుమతులపై స్పష్టత ఏది?**

కోచింగ్ సెంటర్ నిర్వహణకు ఏయే శాఖల నుంచి అనుమతులు తీసుకున్నారు? భవన వినియోగానికి అనుమతి ఉందా? విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా గదులు, వసతులు ఉన్నాయా? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

**తనిఖీలు చేశారా.. చేస్తే ఏం తేలింది?**

ఆరేపల్లిలోని స్వార్తి నవోదయ కేంద్రాన్ని సంబంధిత అధికారులు ఇప్పటివరకు ఎన్నిసార్లు తనిఖీ చేశారు? తనిఖీల్లో ఏమైనా లోపాలు గుర్తించారా? నిబంధనలకు విరుద్ధంగా ఏమైనా ఉంటే నోటీసులు లేదా చర్యలు తీసుకున్నారా? అన్నది వెల్లడించాల్సి ఉంది.

**ఆమ్యామ్యాల ఆరోపణలు..**

కోచింగ్ సెంటర్ విషయంలో అధికారులకు ఆమ్యామ్యాలు అందుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు అధికారిక నిర్ధారణ లేదు. ఆరోపణల్లో వాస్తవమెంతో సంబంధిత అధికారులు విచారణ జరిపి ప్రజలకు స్పష్టత ఇవ్వాలి.

**జిల్లా అధికారుల తీరుపై సందేహాలు**

విద్యార్థుల భద్రతకు సంబంధించిన అంశాలు ఉన్నప్పుడు అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉంది. మరి ఆరేపల్లిలోని స్వార్తి నవోదయ విషయంలో అధికారులు తీసుకున్న చర్యలేంటి? అధికారుల మౌనం వెనుక కారణమేంటి? అన్న సందేహాలు తల్లిదండ్రులు, విద్యార్థుల నుంచి వినిపిస్తున్నాయి. స్వార్తి నవోదయకు సంబంధించిన అనుమతులు, తనిఖీ నివేదికలు, భద్రతా ప్రమాణాలపై జిల్లా అధికారులు పూర్తి వివరాలు వెల్లడించాలి. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.. ఆరోపణలు అవాస్తవమైతే అదే విషయాన్ని అధికారికంగా స్పష్టం చేయాలి.

# ప్రభుత్వ ఉద్యోగులకు దసరా కానుక!

## రెండు డీఏలు చెల్లింపుకు ప్రభుత్వం ఆమోదం



**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 02**

తెలంగాణ రాష్ట్రం లోని ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షనర్లకు రేవంత్ రెడ్డి సర్కార్ శుభవార్త చెప్పింది. దసరా కానుకగా రెండు కరువు భత్యాల డీఏను ప్రకటించింది. 2024 నుంచి పెండింగ్‌లో ఉన్న డీఏల్లో రెండింటిని విడుదల చేయడానికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రెండింటి బకాయి లను వాయిదాల్లో చెల్లిస్తారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువా రం సాయంత్రం సచివాలయంలో మంత్రివర్గ సమావేశం సుదీర్ఘంగా సాగింది. సమావేశం అనంత రం మంత్రులు పొంగు లేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వివరాలను విలేకరులకు వెల్లడించారు. ఆర్థికంగా భారమైన ప్పటికీ ఉద్యోగ సంఘాలతో చర్చల సందర్భంగా ఇచ్చిన హామీకి కట్టుబడి సీఎం ఉద్యోగులకు డీఏ, పెన్షనర్లకు డీఆర్ మంజూరు చేయడానికి అంగీక రించారని తెలిపారు. దీంతో ఏటా రాష్ట్ర ప్రభుత్వంపై రూ. 2500 కోట్ల భారం పడుతుందని చెప్పారు. సంక్షేమ కార్యక్రమాల్లో పాల్పంచుకుంటున్న ఉద్యోగులు, వారి కుటుంబాలు కూడా సంతోషంగా ఉండాల న్న ఉద్దేశంతో ఈ డీఏ లను ఆమోదించి నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎన్‌నినో పరిస్థితులపై క్యాబి నెట్‌లో సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ వానాకాలంలో 17 శాతం వర్షపాతం లోటు ఉందని నిర్ధారించారు.బుధవారంతో నైరుతి రుతుపవనాల కాలం కూడా ముగిసిన నేపథ్యంలో రాష్ట్రం లో 235 మండలాల్లో తీవ్ర వర్షాభావంతో కరువు పరిస్థితులు నెలకొన్నాయని తేల్చారు. పంటలకే కాకుండా తాగునీటికి కూడా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అంచనాకు వచ్చారు. కరువు ప్రాంతాల్లో తక్షణం చేపట్టాల్సిన చర్యలపై క్యాబినెట్ సబ్ కమిటీ చర్చించా లని మంత్రివర్గం నిర్దేశించింది. సబ్ కమిటీ త్వరగా సమావేశమై ఎల్‌నినో నష్ట నివారణపై చర్చించి, నివేదికను కేబినెట్‌కు అందించాలని చెప్పారు. ఈ నివేదిక పై చర్చించేందుకు మంత్రివర్గం అత్యవ సరంగా సమావేశం అవుతుంది. దీంతో పాటు అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం



# ధర్పల్లి నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ. ఎస్ రైమన్

**నిజామాబాద్, జిల్లా మన దునియా ప్రతినిధి**




నిజామాబాద్ జిల్లా కమిషనరేట్ పరిధిలో ఇటీవల సర్కిల్ ఇన్స్పెక్టర్ బదిలీలో జరిగిన నేపథ్యంలో ధర్పల్లి సర్కిల్ కు నూతన గాఎస్ రైమాన్ బదిలీపై రావడం జరిగింది ఇక్కడ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న బిక్షపతి సౌత్ రూరల్ సర్కిల్ కు బదిలీ కాగా ఆయన స్థానంలో పి సి ఆర్ లో పనిచేస్తున్న ఎస్ రైమన్ ఇక్కడికి బదిలీపై రావడం జరిగింది ధర్పల్లి సిరికొండ ప్రజలు మండల ప్రజలు సహాయ సహకారాలు శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ధర్పల్లి మండల కేంద్రంలో ఎలాంటి పేకాట, ఇసుక అక్రమ రవాణా, అక్రమంగా చట్ట విరుద్ధమైన పనులు చేపడితే వెంటనే సమాచారం అందించండి. వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. రాజకీయ ఒత్తిళ్లకు తలవంచకుండా మధ్య మధ్యవర్తుల ప్రమాణం లేకుండా నేరుగా పోలీస్ స్టేషన్కు వచ్చి తమ ఫిర్యాదులు అందించాలని ఆయన కోరారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

# గౌడ కులస్తులపై సాంఘిక బహిష్కరణ చేసిన తాళ్ల రాంపూర్ విడిసి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### - మోపాల్, నిజామాబాద్ రూరల్ మండల గౌడ సంఘాల డిమాండ్..

**నిజామాబాద్ జిల్లా. మన దునియా ప్రతినిధి:**

ఈ సంవత్సరంప్రజాస్వామ్య దేశంలో ఉంటూ ఆటవిక చర్యలకు పాల్పడుతున్న తాళ్లరాంపూర్ విడిసి పై ప్రభుత్వం తక్షణమే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని మోపాల్ మరియు నిజామాబాద్ రూరల్ మండల గౌడ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ముదక్పల్లి గ్రామంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో గౌడ కులస్తులపైన, గీత కార్మికుల పైన వీడిసి లా ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, గౌడ కులస్తులు ప్రభుత్వం వారికి కేటాయించిన లైసెన్సుల ద్వారా గీత వృత్తి చేస్తూ జీవనం కొనసాగిస్తుంటే వారిపైన దాడులు చేస్తూ, భయాందోళన గురిచేస్తూ, డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయడం, డబ్బులు ఇవ్వకపోతే ఈ విధంగా సాంఘిక బహిష్కరణ చేయడం చట్ట విరుద్ధమని వారు మండిపడ్డారు. రాజ్యాంగం ద్వారా ఏర్పడ్డ ప్రభుత్వాలు, న్యాయ వ్యవస్థ, చట్టాలు, ప్రజాప్రతినిధులు ఉన్నప్పటికీ వాటిని బేఖాతారూ చేస్తూ సమాంతరంగా గ్రామాల్లో గ్రామ అభివృద్ధి కమిటీ పేరుతో సమాంతర ప్రభుత్వాలు నడుపుతున్న ఈ విడిసిలపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేసి జైలుకు పంపాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే



మోపాల్, నిజామాబాద్ రూరల్ మండలాల నుంచి వేలాది మంది గౌడ సోదరులను ఏకం చేసి "చలో రాంపూర్" కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోపాల్, నిజాంబాద్ రూరల్ మండల గౌడ నాయకులు వేణుగౌడ్, సాయిగౌడ్, దశగౌడ్, దత్తగౌడ్ రాజుగౌడ్, అశోక్ గౌడ్, బాలరాజు గౌడ్, ఈశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటిపుల్లారావుకు జర్నలిస్టుల వినతిపత్రం

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**మన దునియా (ఉమ్మడి గుంటూరు జిల్లా) అక్టోబర్ 2**

చిలకలూరిపేట:ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు ఐ.వి. సుబ్బారావు ఆదేశాలు, పల్నాడు జిల్లా కమిటీ సూచనల మేరకు గాంధీ జయంతిని పురస్కరించుకుని పాత్రికేయులు ప్రత్యేక కార్యక్రమాలుచేపట్టారు. పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్, ఏపీయూడబ్ల్యూజే చిలకలూరిపేట అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముందుగా నరసరావుపేట సెంటర్‌లోనిపాత్రికేయుల కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**10 డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేత**

అనంతరం మాజీ మంత్రి,స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావును ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగాజర్నలిస్టులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ 10 ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే పుల్లారావుకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కొప్పుల కళ్యాణ్, కొచ్చర్ల చందు,సిద్దిక్, ఫణి,మనోహర్, సాంబశివరావు, శ్రీకాంత్,రావిపాటి రాజా,సుధ పాల్గొన్నారు.



# గ్రామఅభివృద్ధి పనుల్లో శూన్యం గ్రామ సభల్లో ఆర్భాటమా?

## అభివృద్ధి పనులు పట్టించుకోని సర్పంచ్ సంధ్యారాణి

**మన దునియా, వాజేడు, అక్టోబర్ 2**

వాజేడు మండలం చంద్రుపట్ల గ్రామపంచాయతీలో సర్పంచ్ అనుముల సంధ్యారాణి అభివృద్ధి పనులు పట్టించుకోకుండా కేవలం గ్రామసభలకు పరిమితమైనదిఈరోజు గాంధీ జయంతి సందర్భంగా గ్రామ సభలో పెట్టడం జరిగింది ఈ గ్రామ సభలో సర్పంచ్ ,సెక్రెటర్, కొంతమంది అధికారుల వరకే పరిమితమైనది గాంధీ జయంతి రోజున హరాకోరగా జరిగిన గ్రామసభ సర్పంచ్ సంధ్యారాణి అభివృద్ధి పనులు పట్టించుకోవడంలేదని వార్డు సభ్యులు గ్రామ సభకు రాలేదు కొంతమంది వార్డు మెంబర్లను గ్రామ ప్రజలు గ్రామ సభకు ఎందుకు రాలేదు అని వివరణ కోరగా వారు సర్పంచ్ రోడ్లు బురదగా ఉన్నవి గ్రావలు పోయించమని గ్రామ సభలో తీర్మానం చేసి ఆ తీర్మానాన్ని మినిట్స్ బుక్ లో రాపించి నా కానీ ఇంతవరకు ఆ విషయాలను పట్టించుకోలేదు మరియు కొత్త గ్రామపంచాయతీ బిల్డింగ్ అది పిల్లర్ లెవెల్ లో ఉన్నది దానిని గతంలో ఎంపీడీవో కృపాకర్ గారి దృష్టికి తీసుకువెళ్లగా వారు 10 ,15 రోజుల్లో కాంట్రాక్టర్ తో మాట్లాడి ఆ వర్క్ చేపిస్తామని హామీ ఇచ్చారు కానీ దానిని కూడా మినిట్స్ బుక్కులో గ్రామసభలో తీర్మానం చేసినాము మరియు పల్లె ప్రకృతి వనం లో మొక్కలు లేవు మొక్కలు నాటాలని చెప్పినా ఇప్పటివరకు ఒక్క మొక్క కూడా నాటలేదు వనమోత్సవం రోజున ఆరుబాటంగా ఒకటి రెండు మొక్కలు నాటి ఫోటోలకే పరిమితమైనారు తప్ప పల్లె ప్రకృతి వనంలో మొక్కలు లేవు రోడ్లు బురద ఉన్న చోట మొత్తము గ్రావెల్ పోయాలని తీర్మానం చేసినాము. ఆ తీర్మానం మినిట్స్ బుక్కులో రాసిన దానికి పట్టించుకో లేదు గ్రామపంచాయతీలో రోడ్ క్రాసుల కాడ కొత్త తూరలు వేశారే తప్ప వాటి మీద నుంచి గ్రావలు కూడా పోయలేదు ఏ సమస్య చెప్పిన బాడీ మీటింగ్ లో చెప్పిన గ్రామ సభలో చెప్పిన అది కాగితాల వరకే పరిమితం అవుతుంది తప్ప అది అభివృద్ధి విషయంలో ముందుకు పోవటం లేదు సర్పంచ్ గ్రామపంచాయతీలో ఒక బాధ్యతాయుతమైన వ్యక్తిగా ఉండి కూడా గ్రామపంచాయతీ అభివృద్ధి నోచుకోకపోవడం వార్డు సభ్యులకు చాలా బాధాకరంగా అనిపించి ప్రజల చేత మేము కూడా ఎన్నుకోబడ లేదా? అయితే సమస్యలు చెప్తే ఎందుకు పట్టించుకోవడం లేదు రోడ్లు సైట్ కాలువలు బురద గుంటలుగా మారి దోమలు విపరీతంగా ప్రజలను కరవడం వలన వారికి డెంగ్యూ మలేరియా జ్వరాలు ఎక్కువ కేసులు కనిపిస్తున్నాయి ఈ సమస్యలన్నీటిని తీర్చమని పదేపదే చెప్పిన పెడచెవున పెట్టటం వలన గ్రామ సభకు వెళ్లి జనం మాట్లాడే మాటలకు సమాధానం ఏం చెప్పాలో అర్థం కాక గ్రామ సభకు రాలేదని వార్డు మెంబర్లు అన్నారు ఈ విషయాలన్నీ




ఎంపీడీవో కృపకర్ దృష్టికి తీసుకువెళ్లిన వారు కూడా సమస్యలను గాలికి వదిలేసినారు ఈ విషయాన్ని మన దునియా పత్రిక ద్వారా రెండో వార్డు నెంబర్ తోంగల ఉషారాణి వారి వీధిలో బురద బాగా ఉన్నది రోడ్డుపై ప్రజలు నడిచేటట్టు లేదు అని మూడు నాలుగు గ్రామసభలు చెప్పిన సర్పంచ్ కొంచెం కూడా పట్టించుకోలేదు ఇట్టి విషయాలపై ప్రజలు మీరు ప్రజాప్రతినిధులుగా ఉండి పనులు చేయించడం లేదని మమ్ములవారు తిడుతున్నారు అట్టి విషయాలకు గ్రామ సభకు వెళ్లాలా వద్దా గ్రామసభలు అందరి ముందు నిలదీసి ప్రజలు అడుగుతే వారి సమాధానం ఏం చెప్పాలో తెలవక గ్రామసభకు వెళ్లలేకపోయాము ఇటువంటి విధానాల వల్ల మేము ప్రజాప్రతినిధులుగా ఉండి కూడా మా సర్పంచ్ పనులు చేయించడం లేదు పదే పదే చెప్పిన అభివృద్ధి విషయాలను గాలికి వదిలేస్తున్నారు ఏమైనా గ్రామసభ వాడి మీటింగ్ వరకే విషయాలను పరిమితిలోకి తీసుకొని అభివృద్ధి విషయాలను గాలికి వదిలేస్తున్నారు ఈ విషయాలు ప్రజలు గమనించి మా వంతు చేయవలసిన కృషి మేము చేస్తున్నాము ఈ విషయాలనుపత్రిక ముఖముగా వార్డు సభ్యులు తెలియజేయునైనది ఈ గ్రామపంచాయతీ విషయాలని కలెక్టర్ గారు చొరవ తీసుకొని ప్రజలకు అభివృద్ధి పనులను సర్పంచ్ ద్వారా చేయించాలని మేము కోరుచున్నాము

# పేటకు అరుదైన గౌరవం

## సీఎం చంద్రబాబు చేతుల మీదుగా 'స్వచ్ఛ మున్సిపాలిటీ' అవార్డు అందుకున్న కమిషనర్ శ్రీహరి బాబు

**మన దునియా (ఉమ్మడి గుంటూరు జిల్లా) అక్టోబర్ 2**

చిలకలూరిపేట:విజయవాడ వేదికగా జరిగిన ఒక ప్రతిష్టాత్మక కార్యక్రమంలో చిలకలూరిపేట మున్సిపాలిటీకి అరుదైన గౌరవం దక్కింది. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో, పర్యావరణ హితమైన విధానాలను అమలు చేయడంలో కనబరిచిన అత్యుత్తమ పనితీరుకు గాను రాష్ట్ర ప్రభుత్వం చిలకలూరిపేటను 'స్వచ్ఛ మున్సిపాలిటీ' అవార్డుకు ఎంపిక చేసింది.ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు సగర్వంగా అందుకున్నారు. విజయవాడలో జరిగిన ఈ అవార్డుల ప్రదానోత్సవంలో, సీఎం చంద్రబాబు నాయుడు కమిషనర్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ ఈ జ్ఞాపికను మరియు ప్రశంసాపత్రాన్ని అందజేశారు.పారిశుధ్య నిర్వహణ, ఇంటింటికీ చెత్త సేకరణ, పచ్చదనం పెంపొందించడం వంటి విభాగాల్లో పేట మున్సిపాలిటీ అద్భుతమైన ప్రగతిని సాధించింది. మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు సమర్ధవంతమైన నాయకత్వంలో అధికారులు, పారిశుధ్య కార్మికులు, మరియు పట్టణ పౌరుల సమష్టి కృషితోనే ఈ విజయం సాధ్యమైంది.మ




# పల్లె పండుగతో గ్రామాల అభివృద్ధిలో నూతన అధ్యాయం : ప్రత్తిపాటి




- పేదల సేవలో 2.0తో పేదల జీవితాల్లో నూతన మార్పులు .
- బాపూజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం కూటమితోనే సాధ్యం
- పల్లె పండుగ 3.0లో శాసనసభ్యులు ప్రత్తిపాటి

**మన దునియా (ఉమ్మడి గుంటూరు జిల్లా) అక్టోబర్ 2**





పల్లె పండుగతో గ్రామాల అభివృద్ధిలో నూతన అధ్యాయం ప్రారంభమైందని, బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం.. పల్లె సీమల ప్రగతి దిశగా కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.శుక్రవారం ఆయన నాదెండ్ల మండలం అప్పాపురంలో నిర్వహించిన పల్లె పండుగ 3.0లో, పేదలసేవలో 2.0 కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.25 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన అనంతరం, గ్రామంలో మొక్కలు నాటారు. ప్రత్తిపాటి గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని కూటమి ప్రభుత్వం ఒక ఉద్యమంలా నిర్వహిస్తోందని, పేదకుటుంబాల్లో నూతన వెలుగులు నింపుతోందని, పేదల సేవలో కార్యక్రమం.. దేశానికే కొత్త స్ఫూర్తిని ఇస్తోందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పేదల సేవలో 2.0కు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ప్రజా ప్రతినిధులు

# మహాత్మా గాంధీ బాపూజీకి సీఎం రేవంత్ రెడ్డి ఘన నివాళులు!

**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 02**

అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ లంగర్ హౌస్‌లోని బాపూ ఘాట్‌లో తెలంగాణ మంత్రులు ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాపూ ఘాట్‌కు చేరుకుని గాంధీజీకి పుష్పాంజలి ఘటించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సర్వమత ప్రార్థనల్లో గవర్నర్, సీఎం పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమా ర్క, టీపీసీసీ అధ్యక్షు డు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అజహరుద్దీన్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహా దారు వి.హనుమంత రావు, తో పాటు... ప్రభుత్వ విప్‌లు అద్దంకి దయాకర్, రామచంద్రనాయక్, పలువురు ఎమ్మెల్యే లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్ తో పాటు ఇతర ఉన్నతాధికారులు కూడా హాజరై నివాళులర్పించారు.



# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**మన దునియా (ఉమ్మడి గుంటూరు జిల్లా) అక్టోబర్ 2**

పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ ఆదహళ్లి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీస్ అధికారులు,సిబ్బంది గాంధీజీకి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... సత్యం, అహింస, శాంతి, క్రమశిక్షణ, సేవా స్ఫూర్తి వంటి మహాత్మా గాంధీజీ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని అన్నారు. సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనిసూచించారు. గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విధుల్లో నిజాయితీ, అంకితభావంతో ముందుకు సాగాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు, ఏఆర్ డీఎస్పీ మహాత్మా గాంధీ,ఆర్ఐ గోపీనాథ్, నరసరావుపేట రూరల్ ఎస్సై కిశోర్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# దుబ్బాక గ్రామసభలో పాల్గొన్న మండల అభివృద్ధి

## ఎమ్మెల్యే రోడ్లు మంజూరు చేయాలని గ్రామస్తులు.

## ఎమ్మెల్యే రాజీనామా చేయాలి?

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

ధర్పల్లి మండలం దుబ్బాకలో సర్పంచ్ సరోజినీదేవి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఉపసర్పంచ్ శేఖర్రెడ్డి మాట్లాడుతూ మండల అభివృద్ధి అధికారి మారుతి పాల్గొని వివిధ అభివృద్ధి పనులపై చర్చించారు. ఎల్నినో ప్రభావంతో ఏర్పడిన వర్షాభావ పరిస్థితుల్లో కూలీలకు 125 రోజులపాటు ఉపాధి కల్పించేలా వీబీజీ రామ్ జీ ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్లు అధ్వానంగా గుంతలుగా ఏర్పడ్డాయి వెంటనే రోడ్లు వేయించాలని ఎమ్మెల్యే భూపతి రెడ్డిని గ్రామస్తుల తరఫున ఆయన కోరారు. అలాగే దుబ్బాక నుండి రేకులపల్లి వెళ్లే దారిలో శిథిలావస్థకు చేరింది బ్రిడ్జ్ శిథిలావస్థకు చేరింది వెంటనే స్పందించి నూతన బ్రిడ్జి ను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు.. గ్రామస్తులతో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతాం. లేదంటే ఎమ్మెల్యేగా రాజీనామా చేయండి. ఇది రెండు గ్రామాల సమస్య వెంటనే రోడ్లు మంజూరు చేస్తారా? లేదంటే రాజీనామా చేస్తారా ప్రజలకు తెలుపండి. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శేఖర్రెడ్డి, కార్యదర్శి సాయి, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# సర్ ప్రక్రియ గడువు మళ్లీ పొడిగించే ఉద్దేశం లేదు: సుదర్శన్ రెడ్డి!

**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 02**




తెలంగాణలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ గడువును మరోసారి పొడిగించే ఉద్దేశం లేదని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికే ఒకసారి గడువు పొడిగించినందున, ప్రస్తుతం నిర్ణయిం చిన షెడ్యూల్ ప్రకారమే ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సర్ ప్రక్రియను పూర్తి చేయాలన్నదే ఎన్నికల సంఘం ఉద్దేశమని చెప్పారు. సర్ ప్రక్రియలో భాగం గా రాష్ట్రవ్యాప్తంగా 92 లక్షల మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయగా, ఇప్పటివరకు 65 లక్షల మంది నోటీసు లకు సమాధానం ఇచ్చినట్లు సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. వీరిలో 54 లక్షల మందిని ఫైనల్ ఓటరు లిస్టులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. నవంబర్ 5లోగా మిగిలిన ఓటర్లకు సంబంధిం చిన ప్రాసెస్ కంప్లీట్ చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఇకపై హియరింగ్ ప్రాసెస్ ఉండదని, దాని స్థానంలో అవస రమైన డాక్యుమెంట్ల ను సేకరించే ప్రాసెస్ కొనసాగుతుందని సీఈవో తెలిపారు. నోటీసులు అందుకున్న వారి ఇళ్లకే బూత్ లెవల్ అధికారులు వెళ్లి సంబంధిత డాక్యు మెంట్లు సేకరించాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు.

# మురిమడుగులో ట్రెంచ్ తవ్వకాలు నిలిపివేయాలి

## 1980 నుంచి నివాసం ఉంటున్న ఎస్సీ కుటుంబాల జీవనాన్ని దెబ్బతీయొద్దు

## ఆందోళన చేస్తున్న గ్రామస్తులకు సీపీఐ(ఎం) నాయకుల సంఘీభావం

**ఖానాపూర్ ఆర్సి మన దునియా; అక్టోబర్ 2:**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం మురిమడుగు గ్రామంలో అటవీ శాఖ అధికారులు చేపడుతున్న ట్రెంచ్ తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని సీపీఐ(ఎం) నిర్మల్, మంచిర్యాల జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. 1980 నుంచి గ్రామంలో నివాసం ఉంటున్న ఎస్సీ కుటుంబాల జీవనోపాధి, నివాసాలు, రాకపోకలకు ఇబ్బందులు కలిగించేలా పనులు చేపట్టడం సరికాదన్నారు. ట్రెంచ్ తవ్వకాల వల్ల ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు మూడు రోజులుగా ఆందోళన చేస్తున్న నేపథ్యంలో సీపీఐ(ఎం) నాయకులు కనికరం అశోక్, కొండగొర్ల లింగన్న, తొడసం శంబు, ఆత్రం బాపురావు, సోని, లక్ష్మణ్ తదితరులు మురిమడుగు గ్రామాన్ని సందర్శించి ఆందోళనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అటవీ పరిరక్షణ పేరుతో దశాబ్దాలుగా అక్కడ నివసిస్తున్న పేద కుటుంబాల జీవనాన్ని చిన్నాభిన్నం చేయడం సరికాదన్నారు. అటవీ సంరక్షణతో పాటు గ్రామస్తుల చట్టబద్ధమైన హక్కులు, నివాస భద్రత, జీవనోపాధిని కూడా ప్రభుత్వం కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రజలతో చర్చించకుండా ఏకపక్షంగా ట్రెంచ్ పనులు చేపట్టడం వల్ల గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నాయని తెలిపారు. అధికారులు గ్రామానికి వచ్చి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, 1980 నుంచి నివాసం ఉంటున్న కుటుంబాల పరిస్థితి, ప్రభుత్వ రికార్డులు, నివాసాలు, జీవనోపాధి, రాకపోకలను సమగ్రంగా పరిశీలించి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. ట్రెంచ్ తవ్వకాలను వెంటనే నిలిపివేసి, గ్రామస్తులతో చర్చించి సమస్య పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఎలాంటి బలవంతపు చర్యలు చేపట్టకూడదన్నారు. ప్రజల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే గ్రామ ప్రజలతో కలిసి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మరింత విస్తృతమైన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు.



# గాంధీ జయంతి నాడూ ఆగని మాంసం విక్రయాలు

## చిలకలూరిపేటలో నిబంధనలకు తూట్లు!

**మన దునియా (ఉమ్మడి గుంటూరు జిల్లా) అక్టోబర్ 2**

"గాంధీ జయంతి పవిత్ర దినాన జాతిపితను స్మరించుకోవాల్సింది పోయి, చిలకలూరిపేట మున్సిపాలిటీ పరిధిలో మాంసం దుకాణాలు యథావిధిగా నడుస్తుండటం పట్ల ప్రజలు తీవ్ర విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ మార్కెట్ యార్డ్‌లలో చికెన్, మటన్ విక్రయాలు సాగుతున్నా మున్సిపల్ అధికారులు ఎందుకు స్పందించడం లేదంటూ ప్రజలు, ప్రజా సంఘాలు నిలదీస్తున్నాయి."






# ఈనెల 4 న కేంద్ర హోంమంత్రి అమిత్ షా కరీంనగర్ రాక!

**మన దునియా,కరీంనగర్ జిల్లా:అక్టోబర్ 02**

కరీంనగర్ ప్రతిమ మెడికల్ కళాశాలను ప్రారంభించి 25 ఏళ్లు పూర్తయిన సందర్భం గా ఈనెల 4న నిర్వహించే సిల్వర్ జూబ్లీ వేడుకలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ప్రతిమ డీమ్డ్ యూనివర్శిటీ భవన నిర్మాణ పనులకు అమిత్ షా చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో అమిత్ షా పర్యటన, కళా శాలలో ఏర్పాట్లను పరిశీలించేందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, శుక్రవారం ఉదయం11:30 గంటలకు కరీంనగర్ ప్రతిమ మెడికల్ కళాశాలకు చేరుకుని సంబంధిత అధికా రులతో సమావేశం నిర్వహించారు. అనంతరం నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం, ప్రతిమ కళాశాల యాజమా న్యం బోయినపల్లి శ్రీనివాసరావు, చెన్నమనేని వికాస్ రావు, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావులతో కలిసి హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. ప్రతిమ కళాశాల అంతా కలియ దిరిగారు. పైలాన్ ఆవిష్కరణ, డీమ్డ్ వర్శిటీ పైలాన్ స్టోన్, ఫోటో ఎగ్జిబిషన్ పరిసరాలతోపాటు విద్యార్థులను ఉద్దేశిం చి ప్రసంగించేందుకు ఏర్పాటు చేసిన సభా ప్రాంగణాన్ని కూడా బండి సంజయ్ పరిశీలించారు.



# ఆర్‌టిఐ కమిటీ సభ్యుల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మన దునియా,అక్టోబర్ 2, మంచిర్యాల జిల్లా**



సమాచార హక్కు చట్టం2005ను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడం, సమాచార హక్కు చట్టం అమలుకు సంబంధించి జిల్లా స్థాయిలో సమన్వయం, పర్యవేక్షణ, అమలు ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి సమన్వయ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీలో ఇద్దరు ఆర్‌టిఐ కార్యకర్తలను నామినేషన్ రోటేషన్ పద్ధతిలో సభ్యులుగా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాకు చెందిన ఆసక్తి, అర్హత కలిగిన ఆర్‌టిఐ కార్యకర్తలు జిల్లా స్థాయి సమన్వయ కమిటీలో సభ్యులుగా సేవలందించేందుకు తమ దరఖాస్తులను ప్రజా సమాచార అధికారి,జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా కలెక్టర్ కార్యాలయం, మంచిర్యాలలో ఈ నెల 6వ తేదీ లోగా వ్యక్తిగతంగా సమర్పించవలసి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, సూచనలకు అనుగుణంగా ఇద్దరు ఆర్‌టిఐ కార్యకర్తలను కమిటీ సభ్యులుగా నామినేట్ చేయడం జరుగుతుందని, జిల్లాలోని ఆర్‌టిఐ కార్యకర్తలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని నిర్ణీత గడువులోగా తమ దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు.

మన దునియా
Our News Our World
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
శనివారం
అక్టోబర్ 03, 2026

# మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నివాళులు

**మహాత్మా గాంధీ విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన పూజల హరికృష్ణ**

**మన దునియా,సిద్దిపేట:అక్టోబర్ 02**

సిద్దిపేట: భారత జాతిపిత, శాంతి మార్గదర్శి మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహానికి, సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ అహింస, సత్యాగ్రహం, శాంతి, సామరస్య సూత్రాలతో దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు చేసిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, ఆయన చూపిన సత్యం, అహింస మార్గంలో సమాజం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంప మహేందర్ రావు, బొమ్మల యాదగిరి, కలీముద్దీన్ అహ్మద్, దాస అంజన్న, మార్క సతీష్, డీసీసీ మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, కొత్త మహిపాల్ రెడ్డి, వాహబ్, ఎర్ర మహేందర్,మేరుగు రాజు అనిల్, సీత బాలు,చోట అజమాత్,అతిఫ్,పాత కోటి,పవన్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# హైదరాబాద్ పోలీస్ వ్యవస్థలో భారీ మార్పులు?

**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 02**

హైదరాబాద్ మహా నగరంలో శాంతిభద్ర తల పరిరక్షణ, పోలీసు వ్యవస్థ పనితీరును ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భారీగా పునర్వ్యవ స్థీకరణ చేపడుతూ హోంశాఖ జీవో ఎంఎస్ నంబర్ 84 (+.రా.వీం.చీశీ. 84) ద్వారా అధికా రికంగా ఆమోదం తెలిపింది. ఈ ఉత్తర్వుల ప్రకారం...సిటీ పోలీస్ పరిధిలోని పలు జోన్లు, డివిజన్లు , పో లీస్ స్టేషన్ల సరిహద్దు లను సవరించారు. మహా నగర విస్తరణ, జనాభా పెరుగుదల కు అనుగుణంగా పరి పాలనా సౌలభ్యం , శాంతిభద్రతల పర్య వేక్షణను సులభతరం చేసే లక్ష్యంతో ప్రభు త్వం ఈ నిర్ణయం తీసుకుంది. మహానగరం వ్యాప్తం గా మొత్తం 76 ప్రాంతాలకు సంబంధించి పోలీసు పరిధులను ప్రభు త్వం పునర్వ్యవస్థీ కరించింది. ఇందులో భాగంగా కొన్ని పోలీ స్ స్టేషన్ల పరిధులను ఇతర జోన్లు , డివిజన్లకు బదిలీ చేశారు. సికింద్రాబాద్ మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలను మల్కాజిగిరి కమిషనరేట్‌కు బదిలీ చేయగా....మహేశ్వరం, శంషా బాద్, సైబరాబాద్ పరిధుల్లోనూ కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. శంషాబాద్ డివిజ న్‌లోని ఆర్‌జీఐఏ పోలీస్ స్టేషన్ పేరును శంషాబాద్ పీఎస్'గా మారుస్తూ పునర్వ్య వస్థీకరించారు. వీటి తో పాటు రాజేంద్ర నగర్, అబ్దుల్లాపూర్ మెట్, మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ల పరిధులతో పాటు విఐపి ప్రాంతా లైన జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, సనత్‌నగర్ ప్రాంతాల్లోని పోలీసు సరిహద్దులను కూడా పునర్విభజించారు.



**ట్రాఫిక్, ఉమెన్ సేఫ్టీ, సైబర్ వింగ్‌ల పరి ధుల పునర్విభజన**

కేవలం లా అండ్ ఆర్డర్ పీఎస్‌లకే పరిమితం కాకుండా ప్రత్యేక విభాగాలు, వింగ్‌లలోనూ ప్రభు త్వం పునర్వ్యవ స్థీకరణ చేపట్టింది. నగరంలో ట్రాఫిక్ నిర్వహణను మరింత క్రమబద్ధీక రించేందుకు ట్రాఫిక్ పోలీసు పరిధిలోని జోన్లు, డివిజన్లను సరికొత్తగా వర్గీకరించారు. మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్య మిస్తూ ఉమెన్ సేఫ్టీ వింగ్ పరిధిలో కొత్తగా జోన్లను కేటాయిం చారు. పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు, బాధితులకు వేగంగా న్యాయం అందించేందుకు వీలుగా జోనల్ సైబర్ సెల్ పరిధులను కూడా పునర్వ్యవస్థీ కరిస్తూ ప్రభుత్వం జీవోలో స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ నూతన సరిహద్దుల అమలు తో పౌరులకు పోలీసు సేవలు మరింత సులువుగా, వేగంగా అందనున్నాయి.

# ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

**మన దునియా, అక్టోబర్ 02,మంచిర్యాల జిల్లా**

భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం సొసైటీ వ్యవస్థాపకుడు షేక్ అజీముద్దీన్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు, దేశ మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. 'జై జవాన్ – జై కిసాన్' నినాదంతో ప్రజల్లో ఎనలేని స్ఫూర్తిని నింపి, నిరాడంబరతకు ఆయన మారుపేరుగా నిలిచారు. దేశానికి లాల్ బహదూర్ శాస్త్రి అందించిన నిస్వార్థ సేవలు ఎప్పటికీ చిరస్మరణీయం. అంతేకాకుండా, యువత ఇలాంటి మహనీయుల జయంతులను కేవలం సెలవు దినంగా (హాలిడేలా) భావించకుండా, వారు దేశం కోసం చేసిన త్యాగాలు సేవలను స్మరించుకుంటూ, వారి ఆదర్శాల బాటలో నడవాలి."ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజకుమార్, కార్యదర్శి గాండ్ల సంజీవ్, ప్రతినిధులు జావిద్ పాషా, పృధ్వి, సాయి నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మహాత్మా గాంధీ 156వ జయంతి వేడుకలు

**మన దునియా, అక్టోబర్ 02,మంచిర్యాల జిల్లా**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీరాంపూర్ బస్టాండ్ యందు తెలంగాణ రాష్ట్ర బి ఎం ఎస్ ఆటో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ చెల్ల విక్రమ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 156వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం చెల్ల విక్రమ్ మాట్లాడుతూ– మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, స్వచ్ఛత మార్గం నేటి యువతకు ఆదర్శమని,– బ్రిటిష్ పాలనపై సత్యాగ్రహం, సహాయ నిరాకరణ ఉద్యమాలతో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుడు గాంధీజీ అని,– గాంధీ గారు కలలు కన్న స్వచ్ఛ భారత్, గ్రామ స్వరాజ్యం, స్వదేశీ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని,–ఆటో కార్మికులు గాంధీ బాటలో నిజాయితీగా, ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఆటో యూనియన్ కార్మికులు, జైపూర్ మండల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ ఉత్తమ ఫోటోగ్రాఫర్ అవార్డు అందుకున్న సూర్యాపేట ఫోటోగ్రాఫర్ మదూరి బ్రహ్మాచారి

**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 02**

సూర్యాపేట: జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ పత్రిక ఫోటోగ్రాఫర్ మదూరి బ్రహ్మాచారి జాతీయ ఉత్తమ ఫోటోగ్రాఫర్ అవార్డు అందుకున్నారు. శుక్రవారం గుంటూరు జిల్లాలోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని వికాస్ క్యాంపస్లో 157 వ గాంధీ జయంతి ఉత్సవాల్లో భాగంగా జరిగిన సమావేశంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు తీసిన ఫోటోలలో రెండింటిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం క్రియేటివిటీ ఆఫ్ కల్చర్ కమిషన్ గౌట్ ఆఫ్ ఏపీ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరు వారు ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా దేశ స్థాయిలో నిర్వహించిన పోటీలలో ప్రదర్శించగా జాతీయ ఉత్తమ ఫోటోగ్రాఫర్ అవార్డు దక్కింది.ఆయనకు మాజీ మంత్రి ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, రిజిస్టర్ సింహాచలం, మల్లికార్జున రావు శివ వరప్రసాద్, ప్రిన్సిపాల్ సురేష్ కుమార్, తమ్మా శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా జాతీయ ఉత్తమ ఫోటోగ్రాఫర్ అవార్డు అందుకున్నట్లు ఆయన తెలిపారు. ఆయనకు ధృవ పత్రం, నగదుతో పాటు శాలువుతో సన్మానించారు.జాతీయ స్థాయిలో తెలంగాణలోని సూర్యాపేటకు పేరు తెచ్చిన సందర్భంగా ఆయనకి పలువురు నాయకులు, బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలియజేశారు.




# జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**మన దునియా, అక్టోబర్ 02,మంచిర్యాల జిల్లా**

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మందమర్రి పాత బస్టాండ్ లో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు హఫీస్ ఊర్ రెహమాన్ ఆధ్వర్యంలో వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నాయకులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, గాంధీజీ దేశానికి చేసిన కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి సొతుకు సుదర్శన్ రావు,కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు మంకు రమేష్,జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు పాష,సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సొతుకు ఉదయ్,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కనకం రాజు, సీనియర్ నాయకులు నెరవేట్ల శ్రీనివాస్,సుకూర్,బండి శంకర్,యాకూబ్, చోటు,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మాయా తిరుపతి,జక్కుల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీదే విజయం

**ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించడమే లక్ష్యం: నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**

**పట్టభద్రుల ఓటర్ నమోదుపై బీజేపీ శ్రేణులకు దిశానిర్దేశం**

**మన దునియా,యాదాద్రి భువనగిరి జిల్లా:అక్టోబర్ 02**

యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ అధ్యక్షులు ఉటుకుర్ అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు కార్యశాలకు ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్‌చార్జి నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించడం, ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించడం ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకోవాలని సూచించారు.

**ప్రతి పట్టభద్రుడి వరకు బీజేపీ శ్రేణులు చేరుకోవాలి**

పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, పరిచయస్తుల్లో ఉన్న పట్టభద్రులను గుర్తించి ఓటర్ నమోదుకు ప్రోత్సహించాలని అన్నారు. మొబైల్ ఫోన్, వాట్సాప్, డిజిటల్ మాధ్యమాల ద్వారా ఓటర్ నమోదు సమాచారాన్ని విస్తృతంగా చేరవేయాలని సూచించారు.ఒక్కో కార్యకర్త.. ఒక్కో బాధ్యత.. ప్రతి పట్టభద్రుడితో అనుసంధానం అనే లక్ష్యంతో క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు.పట్టభద్రుల సమస్యలకు బలమైన గొంతుక బీజేపీపట్టభద్రుల సమస్యలు, వారి హక్కులు, భవిష్యత్ అవసరాలను శాసనమండలిలో బలంగా వినిపించేందుకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ప్రాతినిధ్యం కీలకమని పేర్కొన్నారు. గతంలో బీజేపీ నుంచి పలువురు విద్యావంతులు, మేధావులు ఎమ్మెల్సీలుగా పనిచేసి ప్రజా సమస్యలను బలంగా ప్రస్తావించారని తెలిపారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు క్రమశిక్షణ, సమన్వయం, పూర్తి బాధ్యతతో పనిచేసి బీజేపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సింహ గౌడ్, జిల్లా అధ్యక్షులు ఉటుకుర్ అశోక్ గౌడ్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు జిల్లా కన్వీనర్ పాశం భాస్కర్, ఎమ్మెల్సీ కో-కన్వీనర్ దాసరి మల్లేశ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి, మాయా దశరథ, జిల్లా కో-కన్వీనర్ మాధురి చంద్ర, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, ఎస్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేష్ నాయుడు, సీనియర్ నాయకులు పోతశెట్టి రవీంద్ర, భువనగిరి అసెంబ్లీ ఎమ్మెల్సీ కన్వీనర్ చందా మాయందర్, ఆలేరు ఎమ్మెల్సీ కన్వీనర్ ఒట్టిపల్లి శ్రీనన్న తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



# కవ్వల్ మత్స్య సహకార సంఘం ఎన్నిక ఏకగ్రీవం

## మత్స్యకారుల ఐక్యతతో నూతన కార్యవర్గం ఎన్నిక

**ఖానాపూర్ ఆర్సి మన దునియా: అక్టోబర్ 02:**

జన్నారం: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కవ్వల్ గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. గ్రామంలోని మత్స్యకారులు ఐక్యంగా ఉండి సంఘ అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు గ్రామస్తులు, మత్స్యకారులు శుభాకాంక్షలు తెలిపారు. కవ్వల్ చెరువు అభివృద్ధి, అధిక సంఖ్యలో చేప పిల్లల విడుదల, మత్స్యకారులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. మత్స్యకారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నాయకులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను గ్రామస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. కవ్వల్ చెరువుతో పాటు జన్నారం మండలంలోని ఇతర చెరువుల అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

**ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గం:**

అధ్యక్షుడిగా లకావత్ బన్సీ నాయక్, ఉపాధ్యక్షుడిగా భానోత్ అక్క్య, ప్రధాన కార్యదర్శిగా బోడ జలపతి నాయక్ ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా బాదావత్ శ్రీనివాస్ నాయక్, బోడ కొమురు నాయక్, బోడ విజయ్ కుమార్, రాథోడ్ దివరావ్, లకావత్ బలిరామ్, లకావత్ తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో మత్స్య సహకార సంఘం మరింత అభివృద్ధి సాధించి, గ్రామంలోని మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని పలువురు ఆకాంక్షించారు.





# కవ్వాల్ టైగర్ జోన్ ఆంక్షలు ఎత్తివేయాలి

## ప్రజల హక్కులను హరిస్తున్న ఆంక్షలను తక్షణమే తొలగించాలి: సీపీఎం

**ఖానాపూర్ ఆర్సి మన దునియా,జన్నారం;అక్టోబర్ 2:**

కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో ప్రజలపై విధిస్తున్న ఆంక్షలను తక్షణమే ఎత్తివేసి, కవ్వాల్ టైగర్ జోన్‌ను రద్దు చేయాలని సీపీఎం నిర్మల్, మంచిర్యాల జిల్లా కమిటీలు డిమాండ్ చేశాయి. జన్నారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో నిర్మల్, మంచిర్యాల జిల్లాల పరిధిలోని టైగర్ జోన్ బాధ్యుల సమావేశం కొండగొర్ల లింగన్న అధ్యక్షతన జరిగింది. సమావేశంలో టైగర్ జోన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న అటవీ ఆంక్షలు, గృహ నిర్మాణం, జీవనోపాధి తదితర సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా టైగర్ జోన్ కన్వీనర్ గౌతమ్ కృష్ణ, సీపీఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కనికరం అశోక్ మాట్లాడుతూ.. స్థానిక ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా విధించిన ఆంక్షల కారణంగా గ్రామీణులు, ఆదివాసీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తరతరాలుగా అడవిపై ఆధారపడి జీవిస్తున్న ప్రజల జీవనోపాధికి ఆటంకాలు కలిగించడం సరికాదని పేర్కొన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకోవడంలోనూ అటవీ ఆంక్షల పేరుతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వంట చెరుకు కోసం కట్టెలు తెచ్చుకోవడంపైనా ఆంక్షలు విధించడం వల్ల పేద కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు. అటవీ శాఖ సిబ్బంది దౌర్జన్యాలకు పాల్పడుతున్నారనే ఫిర్యాదులపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ప్రజల భాగస్వామ్యంతోనే సంరక్షణ**

పులులు, వన్యప్రాణుల సంరక్షణకు తాము వ్యతిరేకం కాదని, అయితే వన్యప్రాణుల సంరక్షణ పేరుతో స్థానిక ప్రజల హక్కులను హరించడాన్ని అంగీకరించబోమని సీపీఎం నాయకులు స్పష్టం చేశారు. ప్రజల నివాసం, జీవనోపాధి, విద్య, వైద్యం, రహదారులు, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక హక్కులను ప్రభుత్వం రక్షించాలని కోరారు. గ్రామసభల అభిప్రాయాలను తీసుకుని ప్రజల భాగస్వామ్యంతో వన్యప్రాణుల సంరక్షణకు చర్యలు చేపట్టాలని సూచించారు. కవ్వాల్ టైగర్ జోన్ సమస్యలపై అఖిలపక్షాలు, ప్రజాప్రతినిధులు, ఆదివాసీ సంఘాలు, పర్యావరణ నిపుణులతో ప్రభుత్వం వెంటనే సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం సీపీఎం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని, అవసరమైతే నిర్మల్, మంచిర్యాల జిల్లాల పరిధిలోని గ్రామాలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు తొడసం శంబు, సోని, ఆత్రం బాపురావు, బుచ్చన్న, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




# మాముసూరు విమానాశ్రయం పేరు పై ప్రెస్ క్లబ్ హనుమకొండ రౌండ్ టేబుల్ సమావేశం

**మన దునియా హనుమకొండ:**

మామునూరు విమానాశ్రయం గురించి హనుమకొండ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ప్రతిపాదన దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలి తెలంగాణ ఇంటలేక్షువల్ ఫోరం డిమాండ్ తెలంగాణ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో హన్మకొండ ప్రెస్ క్లబ్లో జర్నలిస్ట్ దామెర రవీందర్ అధ్యక్షతన దొడ్డి కొమురయ్య పేరును వరంగల్ మామునూరు విమానాశ్రయం కు పెట్టాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి హాజరై మాట్లాడుతూ.... ప్రపంచంలోనే తెలంగాణ మట్టి మనుషులు చేసిన సాయుధ పోరాటం ఉద్యమాల చరిత్రలో ప్రాముఖ్యత సంతరించుకుంది 1946 జూలై 4న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రలో తుపాకీ గుళ్లకు ఎదురుగా నిలిచి దొడ్డి కొమరయ్య అమరత్వం పొందడం జరిగింది గుర్తుగా వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్ కు దొడ్డి కొమరయ్య పేరును పెట్టడం అమరవీరులకు మనం ఇచ్చే నివాళిగా ఇంటలెక్చువల్ ఫోరం భావిస్తుంది ప్రజలను నానా ఇబ్బందులకు గురిచేసిన రాజరికపు చరిత్రలు భూస్వామ్య దోపిడీ చరిత్రలో తెలంగాణ నిర్మాణాలకు అవసరం లేదని ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చిన వీరుల వీరుల పేర్లను పెట్టాలని తెలియజేయడం జరిగింది తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా వెట్టి చాకిరి విముక్తి అయింది ప్రజా రాజ్యాధికారం కోసం అనేక మంది వీరులు త్యాగం చేశారు చాకలి ఐలమ్మ షేక్ బందర్ కి షేపుల ఖాన్ దొడ్డు కొమురయ్య లాంటి అనేకమంది భూములు గుంజుకున్నా భూస్వాముల పేర్లు ప్రజా కార్లు దేశముఖల పేర్లు రాజరీక చరిత్ర పేర్లు తెలంగాణ ప్రాంతంలో కొనసాగడానికి వీలులేదని ఆత్మగౌరవం కోసం ప్రాణాలు ఇచ్చిన పీర్ల చరిత్ర ప్రపంచానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని కులాలకు మతాలకు అతీతంగా దొడ్డు కొమురయ్య పేరు



సమచితంగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ప్రభుత్వం దొడ్డి కొమరయ్య పేరు పెట్టని పక్షంలో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం అయిందని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది ముఖ్యమంత్రి గతంలో ఒక సమావేశంలో దొడ్డి కొమురయ్య పేరును పెడతామని మాట్లాడడం జరిగింది ఇప్పుడు మాట మార్చితే తెలంగాణ బహుజన ప్రజల ఆగ్రహానికి గురిగావాల్సి వస్తుంది. కాబట్టి సాయుధ పోరాట అమరుల పేర్లు పెట్టాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలని తెలియడం జరిగింది ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో అజాద్ కడమంచి రాంబాబు ఐలయ్య మహేష్ పాణి శ్రావణ్ శివ తిరుపతి లింగయ్య శ్రీనివాస్ చార్వాక కోడల ప్రసాద్ రమేష్ ప్రభాకర్ విద్యార్థి యువజన ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు

# బోధన్‌లో అక్రమ ఇసుక దందాపై ఆరోపణలు

## ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలింపు.. నెలకు రూ.25 వేల ముడుపుల ఆరోపణలు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి , అక్టోబర్ 2 మనదునియా :**

బోధన్ ప్రాంతంలోని ఇసుక రీచ్‌లలో అక్రమ ఇసుక దందా కొనసాగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుమతులు, నిబంధనలను పట్టించుకోకుండా కొందరు ట్రాక్టర్లు, ఇతర వాహనాల ద్వారా ఇసుకను తరలిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వీడియోలో కనిపిస్తున్న దృశ్యాల ప్రకారం ఇసుక ప్రాంతంలో ట్రాక్టర్లు, టిప్పర్లు, జేసీబీలతో పెద్దఎత్తున ఇసుక తరలింపు జరుగుతున్నట్లు కనిపిస్తోంది. దీంతో ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లడంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా జరుగుతోందన్న ఆరోపణలు తెరపైకి వచ్చాయి. ట్రాక్టర్లకు ఇసుక తరలింపునకు సంబంధించి నెలకు రూ. 25 వేల వరకు ముడుపులు చెల్లిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాపై అధికారులు నిఘా పెంచి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.





# సట్లపూర్ తండాలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**మాక్లూర్ మండలం అక్టోబర్ 2 :మనదునియా :**

నిజామాబాద్ జిల్లా: మాక్లూర్ మండలంలోని సట్లపూర్ తండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రపంచానికి చాటిన గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. గ్రామంలో ఐక్యత, పరిశుభ్రత, సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సూర్య ప్రకాశ్, ఉపసర్పంచ్ మహిపాల్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సుప్రియ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# మదన్‌పల్లిలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**మాక్లూర్ మండలం అక్టోబర్ 2 : మనదునియా ':**

నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలంలోని మదన్‌పల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి గ్రామ సర్పంచ్ రాస లావణ్య, ఉప సర్పంచ్ రాస మహేష్‌తో పాటు గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, గ్రామస్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి అందించిన సేవలను, సత్యం, అహింస, శాంతి సిద్ధాంతాలను స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని గ్రామ అభివృద్ధికి, సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పెద్దలు, వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
శనివారం
అక్టోబర్ 03, 2026

# తాళం వేసి బయటకు వెళ్లిన సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు తాళం

### పట్టపగలే ఇంటికి కన్నం! తాళం పగులగొట్టి చొరబాటు.. 8 తులాల బంగారం, 40 తులాలకు పైగా వెండి మాయం

**మన దునియా ప్రతినిధి నిజామాబాద్‌జిల్లా :**

నగరంలోని వినాయకనగర్‌లో పట్టపగలే ఓ ఇంట్లో చోరీ జరిగింది. దత్తాత్రేయ ఆలయం సమీపంలోని ఇంటికి కుటుంబ సభ్యులు తాళం వేసి బయటకు వెళ్లిన సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబడ్డారు.ఇంట్లోని 8 తులాల బంగారు ఆభరణాలు, 40 తులాలకు పైగా వెండి వస్తువులు, రూ.10 వేల నగదు అపహరించినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంటికి తిరిగి వచ్చిన కుటుంబ సభ్యులు తాళం పగులగొట్టి ఉండటాన్ని గుర్తించి వెంటనే నాలుగో టౌన్ పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న ఏహెచ్‌వో సతీష్, సిబ్బంది రమేష్, సుభాష్, పోచయ్య, సందీప్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. చోరీకి సంబంధించిన ఆధారాలను సేకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటనా స్థలంలో లభించిన ఆధారాల ఆధారంగా ఆరోపితుల గుర్తింపు, ఆచూకీ కోసం దర్యాప్తు ముమ్మరం చేసినట్లు పోలీసులు తెలిపారు.



# కవ్వాల్ టైగర్ జోన్ రద్దు చేయాలని 42 రోజులుగా నిరవధిక దీక్ష

### భూమాచారి దీక్షకు సీపీఐ(ఎం) నిర్మల్, మంచిర్యాల జిల్లా కమిటీల సంపూర్ణ మద్దతు

**ఖానాపూర్ ఆర్సి మన దునియా; అక్టోబర్ 02:**

జన్నారం: కవ్వాల్ టైగర్ జోన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జన్నారం మండల కేంద్రంలో భూమాచారి చేపట్టిన నిరవధిక దీక్ష 42వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నిర్మల్, మంచిర్యాల జిల్లా కమిటీల నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి భూమాచారికి సంపూర్ణ మద్దతు, సంఘీభావం ప్రకటించారు. సీపీఐ(ఎం) నాయకులు గౌతమ్ కృష్ణ, కనికరం అశోక్, కొండగర్ల లింగన్న, తొడసం శంబు, సోని, లక్ష్మణ్ తదితరులు దీక్షా శిబిరానికి చేరుకుని భూమాచారిని పరామర్శించారు. కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో స్థానిక ప్రజలు, ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.టైగర్ జోన్ కారణంగా ప్రజల భూములు, జీవనోపాధి, మౌలిక వసతులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల హక్కులు, జీవనోపాధిని పరిరక్షించేలా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. కవ్వాల్ టైగర్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న



ఉద్యమానికి సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతుగా నిలుస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమానికి అండగా ఉంటామని తెలిపారు.

# ప్రకృతి పరిరక్షణతోనే భావితరాలకు భవిష్యత్తు

### వన్యప్రాణి వారోత్సవాల్లో ప్రకృతి నడక.. అటవీ అందాలను ఆస్వాదించిన సందర్శకులు

**ఖానాపూర్ ఆర్సి మన దునియా; అక్టోబర్ 02:**

జన్నారం: అడవులు, వన్యప్రాణుల ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించి ప్రకృతిని ఆస్వాదించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని జన్నారం అటవీ డివిజనల్ అధికారి (ఎఫ్‌డీఓ) ఎం. రామ్మోహన్ పిలుపునిచ్చారు. వన్యప్రాణి వారోత్సవాలను పురస్కరించుకుని అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రకృతి నడక కార్యక్రమం ద్వారా అడవుల ప్రాధాన్యత, జీవవైవిధ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఏడు రోజుల పాటు నిర్వహించే వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా తొలిరోజు శుక్రవారం కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలోని జన్నారం అటవీ శ్రేణి గోందుగూడ గేట్ నంబర్1 వద్ద 'నేచర్ వాక్' (ప్రకృతి నడక) కార్యక్రమాన్ని ఎఫ్‌డీఓ ఎం. రామ్మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అటవీ అధికారులు, సిబ్బంది, ఇతర ప్రతినిధులు అడవిలో సుమారు నాలుగు కిలోమీటర్ల మేర కాలినడకన పర్యటించారు. ప్రకృతి ఒడిలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదిస్తూ, స్వచ్ఛమైన గాలిని పీల్చుకున్నారు. అటవీ ప్రాంతంలోని వివిధ రకాల వృక్షజాతులు, పక్షులను ఆసక్తిగా తిలకించి ప్రకృతి అందాలను కెమెరాల్లో బంధించారు.ఈ సందర్భంగా ఎఫ్‌డీఓ మాట్లాడుతూ అడవులు కేవలం చెట్ల సమూహాలు మాత్రమే కావని, అనేక జీవరాశులకు ఆవాసాలుగా నిలుస్తూ పర్యావరణ సమతుల్యతను కాపాడుతున్నాయని పేర్కొన్నారు. పెద్ద పులులు, చిరుతలు, ఇతర వన్యప్రాణులు ప్రకృతి వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. అడవుల సంరక్షణతోనే జీవవైవిధ్యాన్ని కాపాడుకోగలమని, ప్రకృతి వనరులను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రస్తుత తరుణంలో అడవుల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం, వన్యప్రాణుల పట్ల అవగాహన పెంపొందించడం, ప్రకృతితో మానవ సంబంధాలను బలోపేతం చేయడం ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు ప్రకృతి పరిరక్షణ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని పర్యావరణ హితమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జన్నారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ఆర్ఓ) బాబా ఖాదర్ వాలీ, డిప్యూటీ ఆర్ఓ పి. మమత, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రవి నాయక్‌తో పాటు పలువురు అటవీశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. వన్యప్రాణి వారోత్సవాల్లో






భాగంగా రానున్న రోజుల్లోనూ ప్రకృతి, వన్యప్రాణుల పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# దిల్‌సుఖ్‌నగర్ ఆలయ ఘటనను ఖండించిన బండి సంజయ్

**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 02**

తెలంగాణ :దిల్‌సుఖ్‌నగర్‌లో ఆలయానికి సంబంధించిన ఘటనను కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై సీపీతో మాట్లాడి తక్షణమే దర్యాప్తు చేపట్టాలని కోరారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆలయాలు, భక్తుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఘటనపై తక్షణమే స్పందించాలని బండి సంజయ్ కోరారు.



# మంత్రులందరికీ ఆర్టీసీ, మెట్రో దేపాస్‌ను కొనుగోలు చేసిన భట్టి

**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 02**

తెలంగాణ : డిప్యూటీ భట్టి విక్రమార్క మంత్రులందరికీ ఆర్టీసీ, మెట్రో దేపాస్‌ను డిప్యూటీ కొనుగోలు చేశారు. శుక్రవారం ప్రజాభవన్‌లో మెట్రో–ఆర్టీసీ కామన్ పాస్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఈ పాస్‌లు తీసుకున్నారు. శనివారం ఉదయం 11 గంటలకు బేగంపేట మెట్రో స్టేషన్ నుంచి మంత్రులు ప్రయాణం చేయనున్నారు. హైదరాబాద్‌లో వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.



# లాడ్జిలో ప్రియుడితో ఉన్న యువతిని అపహరించి గ్యాంగ్‌రేప్

### పోలీసుల వేషంలో లాడ్జి గదిలోకి చొరబడి జంటను కిడ్నాప్.. ప్రియుడిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన దుండగులు । భర్తపై కోపంతో భార్యే పథకం రచన.. ఐదుగురు అరెస్ట్

**మన దునియా,కేరళ,త్రిస్సూర్:అక్టోబర్ 02**

కేరళలోని త్రిస్సూర్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. ప్రియుడితో కలిసి లాడ్జిలో ఉన్న యువతిని పోలీసులమంటూ వచ్చిన నలుగురు దుండగులు అపహరించి లైంగిక దాడికి పాల్పడ్డారు. యువతితో ఉన్న వ్యక్తిని కూడా కిడ్నాప్ చేసి తీవ్రంగా కొట్టి గాయపరిచారు.పోలీసుల దర్యాప్తు ప్రకారం.. సెప్టెంబర్ 22న తమిళనాడుకు చెందిన ఓ వివాహితుడు, మలప్పురం జిల్లాకు చెందిన యువతి త్రిస్సూర్ కేఎస్ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని లాడ్జిలో బస చేశారు. ఈ విషయం తెలుసుకున్న అతడి భార్య దేవి భర్త మొబైల్ లొకేషన్‌ను గుర్తించి దుండగులకు చేరవేసింది.అనంతరం ఆరుగురు వ్యక్తులు రెండు కార్లలో లాడ్జికి చేరుకున్నారు. తాము పోలీసులమని లాడ్జి సిబ్బందిని నమ్మించి గంజాయి కేసులో విచారణ కోసం వచ్చామని చెప్పి గదిలోకి ప్రవేశించారు. యువతి, ఆమెతో ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని చేతులు, కాళ్లు కట్టేసి కార్లలో ఎక్కించారు.వారిని తమిళనాడులోని తిరుప్పూర్ వైపు తీసుకెళ్తుండగా యువకుడిపై దుండగులు తీవ్రంగా దాడి చేశారు. ఈ దాడిలో అతడి చేతులు, కాళ్లకు తీవ్ర గాయాలై ఎముకలు విరిగాయి. అనంతరం అతడిని తిరుప్పూర్ సమీపంలోని ఓ ఆస్పత్రి వద్ద వదిలేశారు. యువతిని మరో కారులోకి తరలించిన దుండగులు ఆమెపై సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. అనంతరం ఆమెను ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడి నుంచి తప్పించుకున్న యువతి పోలీసులను ఆశ్రయించింది. ఆమె ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు.

**భార్యే పథకం.. ఐదుగురు అరెస్ట్**

భర్త మరో మహిళతో సంబంధం కొనసాగిస్తున్న విషయం తెలుసుకున్న దేవి ఈ దాడికి పథకం రూపొందించింది. భర్త మొబైల్ లొకేషన్‌ను ముఠాకు చేరవేసి లాడ్జిలో ఉన్న జంటను గుర్తించేలా చేసింది. అనంతరం ముఠా సభ్యులు లాడ్జికి వెళ్లి ఇద్దరినీ అపహరించారు.కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు కొచ్చి విమానాశ్రయం సమీపంలో థామస్ ప్రియదర్శన్ దేవాను అరెస్ట్ చేశారు. అతడిని విచారించిన అనంతరం లభించిన సమాచారంతో తిరుప్పూర్, కోయంబత్తూరు, పళని ప్రాంతాల్లో మరికొందరిని అరెస్ట్ చేశారు. దేవి, థామస్ ప్రియదర్శన్ దేవా, రఘుపతి రాజ్, శంకర్, బాలరాజ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిని కోర్టులో హాజరుపరచగా న్యాయ రిమాండ్‌కు తరలించారు.

**అక్రమ సంబంధాలు.. ఎంతటి దారుణాలకు దారి తీస్తాయో చెప్పే ఘటన**

అక్రమ సంబంధాల కారణంగా ఏర్పడే కుటుంబ కలహాలు, అనుమానాలు, ప్రతీకార చర్యలు చివరకు ఎంతటి దారుణాలకు దారితీయవచ్చో ఈ ఘటన స్పష్టం చేసింది. వ్యక్తిగత సంబంధాల విషయంలో తలెత్తిన వివాదాన్ని చట్టపరంగా పరిష్కరించుకోవాల్సిన చోట దాడులు, అపహరణ, లైంగిక దాడి వంటి నేరాలకు పాల్పడటం తీవ్ర పరిణామాలకు దారి తీసింది. ఈ ఘటనలో ఒక యువతి లైంగిక దాడికి గురికాగా, ఆమెతో ఉన్న వ్యక్తి తీవ్ర గాయాలతో ఆస్పత్రి పాలయ్యాడు. కేసులో అరెస్టయిన నిందితుల నుంచి పోలీసులు మరిన్ని వివరాలు సేకరిస్తున్నారు. ఘటనకు సంబంధించిన ఇతర వ్యక్తుల పాత్రపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది.

మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
శనివారం
అక్టోబర్ 03, 2026

# వన్యప్రాణి సంరక్షణపై అవగాహన ర్యాలీ

**మహబూబాబాద్ జిల్లా / కొత్తగూడ/ అక్టోబర్ 2మన దునియా**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాలను పురస్కరించుకుని కొత్తగూడ ఇన్చార్జి ఎఫ్ఆర్ఓ వరప్రసాద్ రావు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన వీధుల మీదుగా ర్యాలీ కొనసాగగా, వన్యప్రాణులు, అడవుల పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఎఫ్ఆర్ఓ మాట్లాడుతూ అడవులు, వన్యప్రాణులు ప్రకృతి సమతుల్యతకు ఎంతో కీలకమని పేర్కొన్నారు. వన్యప్రాణుల సహజ ఆవాసాలను కాపాడటం, అక్రమ వేటను అరికట్టడం, అడవుల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం పెంచడం ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. వన్యప్రాణులకు హాని కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని, అడవుల్లో అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. వన్యప్రాణుల సంరక్షణలో అటవీ శాఖతో కలిసి స్థానిక ప్రజలు బాధ్యతాయుతంగా ముందుకు రావాలని కోరారు.




# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి/ అక్టోబర్ 2/ మన దునియా**

మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొరస చంద్రలేఖ మాట్లాడుతూ.. అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.స్థానిక బస్టాండ్ సెంటర్‌కు 'ఎంజీ రోడ్'గా నామకరణం చేయాలని ఏ ఐ టి యు సి రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ ప్రతిపాదించగా, పంచాయతీలో తీర్మానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పువ్వాల లలితారావు, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు కొదుమూరి గోపాల్, నాయకులు బండి కొమరయ్య, శనగపాటి సీతారాములు, వార్డు సభ్యురాలు ఓకే వెంకటమ్మ, సంఘ ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్ లో పారిశుద్ధ్య కార్మికులకు బిజెపి ఘన సన్మానం

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 2 పెద్దపల్లి జిల్లా మన దునియా**

లాల్‌బహదూర్ శాస్త్రి, మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఎస్సీ మోర్చా పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి దబ్బేట కమలాకర్ ఆధ్వర్యంలో ఎన్టీపీసీ ప్రధాన కూడలిలో శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి పారిశుద్ధ్య కార్మికులకు శాలువాలు కప్పి సన్మానించారు. కొద్దిసేపు ఆమె కూడా రోడ్లు ఊడ్చారు. ప్రజల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతిరోజూ కష్టపడి పనిచేస్తున్న వారి సేవలను అభినందించారు. మహాత్మా గాంధీ స్వచ్ఛతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని, లాల్‌బహదూర్ శాస్త్రి సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని అన్నారు. అనంతరం బీజేపీ నాయకులు స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించారు. స్వచ్ఛత ఒక్కరోజు కార్యక్రమంగా కాకుండా ప్రతి ఒక్కరి నిత్య బాధ్యతగా మారాలని కందుల సంధ్యారాణి అన్నారు. స్వచ్ఛమైన పరిసరాలు, ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పరిశుభ్రతను పాటించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో 32వ డివిజన్ కార్పొరేటర్ తోట కుమారస్వామి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మచ్చ విశ్వాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసిపేట శివాజీ, లేబర్ సెల్ జిల్లా కన్వీనర్ తడగొండ నర్సయ్య, సిలివేరి అంజి, ఓర్సు రమేష్, ఎస్సీ మోర్చా జిల్లా మీడియా ఇన్‌చార్జి గోషిక రమేష్, నాయకులు జుల విజయ్, బూత్ అధ్యక్షుడు పల్లికొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో 'ప్రైవేట్' దందా?

## రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు పంపడంపై అనుమానాలు.. సిబ్బంది లేఖల వెనుక అసలు కథేంటి?

## ఆసుపత్రిలో ఆరోపణలపై అధికారుల మౌనం.. వాస్తవాలు తేల్చేందుకు విచారణకు డిమాండ్

**భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / అక్టోబర్ 2 / మన దునియా**




:పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాల్సిన ప్రభుత్వ ఆసుపత్రిలో చోటుచేసుకుంటున్న పరిణామాలు చర్చనీయాంశంగా మారాయి. అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే కొందరు రోగులను ప్రభుత్వ వైద్యం నుంచి ప్రైవేట్ ఆసుపత్రుల వైపు మళ్లిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ విధుల్లో ఉన్న కొందరికి ప్రైవేట్ వైద్య సంస్థలతో సంబంధాలు ఉన్నాయనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంలో ఆర్థిక ప్రయోజనాలు లేదా కమీషన్ల పాత్ర ఉందా అన్నది అధికారుల విచారణలో తేలాల్సి ఉంది.

### ప్రభుత్వ సేవలకే గండమా?

ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సేవలను పూర్తిస్థాయిలో వినియోగించకుండా రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు పంపుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన రోగులపై దీని ప్రభావం పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నప్పుడు రోగులను ఇతర ఆసుపత్రులకు ఎందుకు పంపుతున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు పంపే వ్యవహారంలో ఎలాంటి ఆర్థిక ప్రయోజనాలు లేవని అధికారులు స్పష్టం చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

### ప్రశ్నించిన వైద్యురాలిపై వివాదం

ఆసుపత్రిలో జరుగుతున్నట్లు చెబుతున్న పరిణామాలను ఒక మహిళా వైద్యురాలు ప్రశ్నించారని, పేద రోగులకు ప్రభుత్వ వైద్యం అందేలా చూడాలని ఆమె పట్టుబట్టినట్లు సమాచారం. అక్రమాలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆమె హెచ్చరించినట్లు స్థానిక వర్గాలు చెబుతున్నాయి. ఆమె కొంతకాలం సెలవులో ఉన్న అనంతరం తిరిగి విధుల్లో చేరే సమయంలో కొందరు సిబ్బంది అభ్యంతరాలు వ్యక్తం చేశారని, ఆమె విధుల్లో కొనసాగితే తాము పనిచేయబోమంటూ పైఅధికారులకు లేఖ ఇచ్చినట్లు సమాచారం. అయితే ఆ లేఖ వెనుక అసలు కారణాలపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### తెల్లకాగితాలపై సంతకాల ఆరోపణలు

కొంతమంది సిబ్బందిని ఒప్పించి లేదా ఒత్తిడికి గురిచేసి ఖాళీ కాగితాలపై ముందుగానే సంతకాలు తీసుకున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఆ సంతకాలను ఉపయోగించి అనంతరం లేఖ రూపొందించారా? అనే అనుమానాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంలో సిబ్బంది స్వచ్ఛందంగా లేఖ ఇచ్చారా? లేక ఎవరైనా ఒత్తిడి చేశారా? అన్న అంశాలపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉంది. సంతకాలు ఎప్పుడు, ఏ సందర్భంలో తీసుకున్నారనే విషయాన్ని కూడా అధికారులు పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు.

### ఆసుపత్రి నిర్వహణపై ప్రశ్నలు

ఆసుపత్రిలో ఇలాంటి పరిణామాలు చోటుచేసుకుంటున్నప్పటికీ వాటిపై తగిన చర్యలు ఎందుకు కనిపించడం లేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రి పరిపాలనను పర్యవేక్షించాల్సిన అధికారులు ఈ ఆరోపణలపై స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే ప్రభుత్వ విధుల్లో ఉన్న మరో మహిళా వైద్యురాలికి సంబంధించిన ప్రైవేట్ వైద్య కార్యకలాపాలపై కూడా స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే వీటిలో ఏవి వాస్తవం, ఏవి కేవలం ఆరోపణలు అన్నది అధికారిక విచారణ ద్వారానే తేలాల్సి ఉంది.

### సమగ్ర విచారణకు డిమాండ్

అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు పంపుతున్నారనే ఆరోపణలు, ప్రైవేట్ వైద్య సంస్థలతో సంబంధాలపై వస్తున్న అనుమానాలు, సిబ్బంది నుంచి తెల్లకాగితాలపై సంతకాలు తీసుకున్నారనే అంశం, మహిళా వైద్యురాలిపై తలెత్తిన వివాదంఇవన్నింటిపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. విచారణలో ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, ఆరోపణలు నిరాధారమైతే వాటిపై కూడా స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. పేద ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ వైద్యం ఎలాంటి వివాదాలకు, ప్రైవేట్ ప్రయోజనాలకు తావులేకుండా పారదర్శకంగా కొనసాగించాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# ఘనంగా గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

**మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ అక్టోబర్ 2మన దునియా**

కొత్తగూడ మండలం లోని జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను కొత్తగూడ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శు క్రవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ రూపుసింగ్ గారి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం లికాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ రూపుసింగ్‌లి మాట్లాడుతూ...లిదేశ స్వాతంత్ర్య పోరాటంలో సత్యం, అహింస అనే ఆయుధాలతో ఆంగ్లేయులను తరిమికొట్టిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. "జై జవాన్ - జై కిసాన్" నినాదంతో దేశానికి దిశానిర్దేశం చేసిన నిరాడంబర నాయకుడు లాల్ బహదూర్ శాస్త్రి అని గుర్తుచేశారు. వారి త్యాగాలు, ఆశయాలు నేటి తరానికి ఆదర్శనీయమని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వారి మార్గంలోనే పయనిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు వజ్జ సారయ్య, రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణ రెడ్డి, గుంజేడు ట్రస్ట్ బోర్డు చైర్మన్ బుర్కా నరేందర్,జిల్లా నాయకులు వీరనేని వెంకటేశ్వర్రావు, జిల్లా ర్ సెల్ ప్రధాన కార్యదర్శి బోడ ఈర్య,ఓబీసీ జిల్లా నాయకులు వల్లెపు రంజిత్, ర్ సెల్ మండల అధ్యక్షులు వజ్జ బాలరాజు,యూత్ అధ్యక్షులు చొప్పరి కుమార్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్,గ్రామ కమిటీ అధ్యక్షులు సిద్దబోయిన లక్ష్మి నారాయణ, మాజీ అధ్యక్షులు గుమ్మడి సమ్మయ్య, మాజీ ఎంపిటీసీ హలవత్ సురేష్,ాజ సెల్ మండల అధ్యక్షులు ఐత అనిల్ ఓబీసీ అధ్యక్షులు నోముల ప్రశాంత్,ప్రధాన కార్యదర్శి యాదగిరి కిరణ్,నాలి బాలకృష్ణ, సతీష్ పాకాల స్వామి,మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బిజెపి లేబర్ సెల్ ఆధ్వర్యంలో చెప్పులు కుట్టే కార్మికులకు సన్మానం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 2 పెద్దపల్లి జిల్లా మన దునియా**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా బీజేపీ లేబర్ సెల్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ తడగొండ నర్సయ్య ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన కూడలిలో చెప్పులు కుట్టే కార్మికులను శుక్రవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్మికుల సేవలను గుర్తించి వారిని గౌరవించడం కార్యక్రమం ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు క్యాతం వెంకట రమణ, పెద్దపల్లి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్, లేబర్ సెల్ జిల్లా కో-కన్వీనర్ ఎల్తూరి రాజయ్య, జనగామ మండల కన్వీనర్ బియ్యాల మహేందర్, లక్ష్మీనగర్ మండల కన్వీనర్ వీరబోయిన శ్రీనివాస్ యాదవ్, తిలక్‌నగర్ మండల కన్వీనర్ జక్కుల ప్రవీణ్, ఎన్టీపీసీ మండల కన్వీనర్ ఎరుకొండ తిరుపతి, బీజేపీ 60వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి అరిగెల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



# నక్కలగుట్ట మార్గంలో రాకపోకలు

## చొరవ చూపిన సర్పంచ్ వట్టం శ్రీనుబాబు

**మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ అక్టోబర్ 2మన దునియా**

మహబూబాబాద్:కొత్తగూడ మండలం గోపాలపురం గ్రామపంచాయతీ పరిధిలోని నక్కలగుట్టకు వెళ్లే దారి అధ్వానంగా తయారవ్వడంతో గత కొన్ని రోజులుగా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.ఈ విషయాన్ని గమనించిన గోపాలపురం గ్రామ సర్పంచ్ వట్టం శ్రీనుబాబు తక్షణమే స్పందించారు. గ్రామస్తుల ఇబ్బందులను తొలగించేందుకు సొంత చొరవతో దారి మరమ్మతు పనులను చేపట్టారు. జెసిబి సహాయంతో గోతులను పూడ్చివేసి, రోడ్డును రాకపోకలకు అనుకూలంగా పునరుద్ధరించారు. తమ సమస్యను వేగంగా పరిష్కరించిన సర్పంచ్ వట్టం శ్రీనుబాబుకు గోపాలపురం గ్రామస్తులు, వాహనదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# సత్యం.. అహింసే గాంధీ బాట

**సూర్యాపేట/నేరేడుచర్ల, అక్టోబర్ 2: మన దునియా**

నేరేడుచర్లలో సీపీఐ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని మతసామరస్య దినోత్సవంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ.. అహింస, సత్యాగ్రహం ద్వారా గాంధీజీ స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించారని అన్నారు. గాంధీజీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో చిలకరాజు శ్రీను, కొమర్రాజు వెంకట్, ముత్యాల భాస్కర్, బత్తిని శ్రీనివాస్, నిఖిల్, చక్రవర్తి, సందీప్, మనోజ్, సయ్యద్ పాషా, చింతకాయల రవి, రామబ్రహ్మం, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



మన దునియా
RNI Number TELTEL/2023/85680
Our News Our World
మన అక్షరం - మన ప్రపంచం
శనివారం
అక్టోబర్ 03, 2026

# నిస్వార్ధ రాజకీయ నాయకుడు ప్రధాని మోడీ - బీజేపీ మండల అధ్యక్షుడు శంకర్ నాయక్

## ఘనంగా సేవా సంకల్ప్ అభియాన్ అంగన్వాడీలు, ఆశా వర్కర్ల సత్కారం..

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /అక్టోబర్ 2/ మన దునియా**

ములకలపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షులు గుగులోత్ శంకర్ నాయక్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో.. ప్రజలకు సేవనందిస్తున్న అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గుగులోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా కలిపి 25 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. 13 ఏళ్ల ప్రధాని పాలనలో ఎటువంటి ఆశలూ ఆశయాలూ ఆశించకుండా, నిస్వార్థ రాజకీయ నాయకుడిగా దేశాభివృద్ధే ధ్యేయంగా సుపరిపాలన అందించారని కొనియాడారు. ప్రజల ఆశీస్సులతో 2047 నాటికి దేశాన్ని అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా నిలిపేందుకు ప్రధాని తలపెట్టిన 'వికసిత్ భారత్' లక్ష్యం తప్పకుండా నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు తేజవత్ పార్వతి, జరుపల వాణి, నునావత్ బుక్య కళ్యాణి, ఎస్.టి. మోర్చా అధ్యక్షులు భానోత్ మల్లేష్, తేజావత్ సూర్యం, గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గాంధీ ఆశయాలే నేటి తరానికి ఆదర్శం

**సూర్యాపేట/నేరేడుచర్ల, అక్టోబర్ 2: మన దునియా**

నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కొణతం వెంకటరెడ్డి, కమిషనర్ చైతన్యరాజు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గాంధీజీ చూపిన అహింస, సత్యం, స్వచ్ఛత, దేశభక్తి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ నూకల సందీప్‌కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు గుగులోతు రవీందర్ నాయక్, బొలిశెట్టి లక్ష్మయ్య, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కలెక్టర్‌కు వినతి

**సూర్యాపేట,టౌన్అక్టోబర్ 2: మన దునియా**

ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజేఐజేయూ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు వినతిపత్రం అందజేశారు. టీయూడబ్ల్యూజేఐజేయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చలసాని శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోల నాగేశ్వరరావు, బంటు కృష్ణ, ప్రెస్‌క్లబ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ శర్మ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా పలువురు జర్నలిస్టులు తరలివచ్చారు.




# TUWJ (IJU) మండల అధ్యక్షుడిగా చాపలమడుగు నరసింహారావు

**భద్రాద్రి కొత్తగూడెం/జూలూరుపాడు/అక్టోబరు02/మన దునియా**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(ఐజెయూ) జూలూరుపాడు మండలం నూతన అధ్యక్షుడిగా చాపలమడుగు నరసింహారావును నియమించారు. ఈ మేరకు ఖఔజీ (×జీఖ) జిల్లా అధ్యక్షులు రత్నం చేతుల మీదుగా నియామక పత్రాన్ని చాపలమడుగు నరసింహారావుకు అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నరసింహారావు మాట్లాడుతూ యూనియన్ నియమ నిబంధనలు కట్టుబడి మండలంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు.నూతనంగా నియమితులైన అధ్యక్షుడు చాపలమడుగు నరసింహారావుకు పలువురు జర్నలిస్టులు, నాయకులు,మిత్రులు అభినందనలు తెలిపారు.



# ఎమ్మెస్ఎఫ్ జాతీయ సదస్సును విజయవంతం చేయాలి

**సూర్యాపేట/నేరేడుచర్ల, అక్టోబర్ 2:మన దునియా**

అక్టోబర్ 6న హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న ఎమ్మెస్ఎఫ్ జాతీయ ప్రతినిధుల సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల మండలంలో శుక్రవారం సన్నాహక సదస్సు నిర్వహించారు.ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన సదస్సుకు సూర్యాపేట జిల్లా ఎమ్మార్పీఎస్ఎంఎస్పీ ఇన్‌చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కొండపల్లి ఆంజనేయులు మాదిగ, తుంగతుర్తి మండల ఇన్‌చార్జి ఇంజమూరి మల్లయ్య మాదిగ, సీనియర్ నాయకులు బచ్చలకూరి ప్రసాద్ మాదిగ, ఎడవల్లి చంద్రయ్య మాదిగ, వడ్లమూడి ఉపేందర్ మాదిగతో పాటు పలువురు నాయకులు, గ్రామ శాఖల అధ్యక్షులు పాల్గొన్నారు. సదస్సుకు పెద్ద సంఖ్యలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరై జాతీయ ప్రతినిధుల సదస్సును విజయవంతం చేసేందుకు కార్యాచరణపై చర్చించారు.



# లింగాపూర్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు పార్టీలకు అతీతంగా ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్పె 2 పెద్దపల్లి జిల్లా మన దునియా**



ఎన్నికల సమయంలోనే రాజకీయ పార్టీలు ఉంటాయని, ఆ తర్వాత ప్రజలందరూ తనకు సమానమేనని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. లింగాపూర్, హౌసింగ్ బోర్డుతో పాటు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. 29వ డివిజన్ పరిధిలోని లింగాపూర్, హౌసింగ్ బోర్డు ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలని కోరుతూ కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవి శుక్రవారం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌ను క్యాంపు కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం డివిజన్‌లో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేసి చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 29వ డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందేలా ప్రజాప్రతినిధులు ముందుండాలని ఎమ్మెల్యే సూచించినట్లు పేర్కొన్నారు .లింగాపూర్ శివారులో త్వరలో సౌర విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు. లింగాపూర్ అభివృద్ధికి ప్రత్యేకంగా సుమారు రూ.8 కోట్ల నిధులు కేటాయించడంతో పాటు ప్రాంతాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ఆదర్శ డివిజన్‌గా అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు చెప్పారు. డివిజన్ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌కు 29వ డివిజన్ ప్రజల తరఫున, తన తరఫున కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవి కృతజ్ఞతలు తెలిపారు.

# జగన్నాథపురం రూపురేఖలు మారుస్తాం

## ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /అక్టోబర్ 2/ మన దునియా**

భవిష్యత్తులో జగన్నాథపురం పంచాయతీ రూపురేఖలు మారుస్తామని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. జగన్నాథపురం రైతు వేదికలో సర్పంచి కుంజా వినోద్ అధ్యక్షతన నిర్వహించిన గాంధీ జయంతి వేడుకలు, కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.గ్రామానికి రూ.2.5 కోట్లతో సైడ్ డ్రైన్ మంజూరైందని, త్వరలోనే సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. దమ్మపేట-మందలపల్లి వరకు రూ.75 కోట్లతో నాలుగు వరుసల రహదారి, ములకలపల్లి, జగన్నాథపురం మధ్య వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దారు స్వాతి బిందు, ఎంపీడీవో సత్యనారాయణ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్, మండల అధ్యక్షుడు ఎండీ జహీరుద్దీన్, ఆర్ఐ సోయం రాంబాబు, జీపీవో నవీన్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి సురేశ్, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# త్వరలో సీనియర్ సిటిజన్స్ కు ఉచిత బస్సు ప్రయాణం

**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 02**

సీనియర్ సిటిజన్స్ కు ఉచిత బస్సు పాసులు ఇచ్చే అంశా న్ని పరిశీలిస్తున్నట్లు మంత్రి పొన్న ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో గురువారం ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సంద ర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. వీలైనంత త్వరగా సీనియర్ సిటిజన్లకు ఉచిత బస్ పాసులు అందుబాటులోకి తెచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు.అయితే అర్హతలు, స్కీమ్ నిబంధనలు ఖరారు చేయాల్సి ఉంది. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తున్నారు. ఉచిత బస్ పాస్‌లు అందుబాటులోకి వస్తే పురుషులకూ లబ్ధి చేకూరనుంది. ప్రభుత్వం సీనియర్ సిటిజన్లకు ఉచిత బస్ పాస్ ల సౌకర్యా న్ని అందుబాటులోకి తీసుకొస్తే 60ఏళ్లు పైబడిన, వృద్ధ పురుషులు ఉచితం గా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే అవకాశం ఉంటుంది.



# వారంలోగా చెక్కులపై సంతకాలు చేయకుంటే చట్టరీత్యా చర్యలు!

**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 02**

గ్రామ పంచాయతీల్లో చెక్కుల చెల్లింపులకు అడ్డంకులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది,అభివృద్ధి పనుల నిధుల విడుదల, వివిధ బిల్లుల చెల్లింపుల్లో జాప్యం లేకుండా చర్యలు చేపట్టింది. చెక్కుల చెల్లింపులకు ఎలాంటి అడ్డంకులు లేకుండా ప్రక్రియ వేగవంతంగా సాగేలా చూడాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆదేశించడంతో జిల్లా పంచాయతీ అధికారులకు స్పష్టమైన ఉత్తర్వులు జారీ అయ్యాయి. గ్రామాల్లో సర్పంచ్, ఉప సర్పంచ్‌ల మధ్య ఉన్న విభేదాల కారణంగా బిల్లుల చెల్లింపులు నిలిచిపో యి అభివృద్ధి పనుల కు ఆటంకం కలగకుం డా చూడటమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ మార్గదర్శకాలను విడుదల చేసింది. తగిన కారణం లేకుండా 7 రోజులకు మించి చెక్కులపై సంతకం చేయకుండా ఉప సర్పంచ్‌లు కాలయాపన చేస్తే, సంబంధిత జిల్లా కలెక్టర్ వెంటనే విచారణ చేపట్టాల్సి ఉంటుంది. ఆ విచారణలో ఉప సర్పంచ్ ఉద్దేశపూర్వ కంగానే చెక్కులను నిలిపివేసినట్లు తేలితే వారిపై చట్టప్ర కారం తగిన చర్యలు తీసుకుంటారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATEHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST-506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATEHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST-506349. TELANGANA STATE, TITEL-code: RNI NUMBER; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com